కేటీఆర్, కవితను కలిసిన బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కవిత, కేటీఆర్‌తో కనగాల వెంకట్రావు

పెనుబల్లి, జనవరి 2: టీఆర్ఎస్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను పెనుబల్లి బీఆర్ఎస్ పెనుబల్లి మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను బీఆర్ఎస్ యువజన విభాగ రాష్ట్ర నాయకుడు షేక్ హుస్సేన్ గురువారం హైదరాబాద్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కవిత మాట్లాడుతూ జాగృతి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగే బీసీ గర్జన సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఓయు జేఏసీ అధ్యక్షుడు కందుల మధు, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి కోతి విజయ్, కౌశిక్, అబ్దుల్లా, మౌలాలి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తకు వద్దిరాజు, తాతా పరామర్శ

బీఆర్ఎస్ కార్యకర్త మల్లికార్జున్‌ను పరామర్శిస్తున్న తాతా మధు, వద్దిరాజు, సండ్ర

ఖమ్మం/తిరుమలాయపాలెం, జనవరి 2: కాంగ్రెస్ గుండాల దాడి లో గాయపడి ఖమ్మం మమత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తిరుమలాయపాలెం మండలం సుద్దవాగుతండా చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బానోత్ మల్లికార్జున్‌ను రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గురువారం పరామర్శించారు. అతడి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ పార్టీ కార్యకర్తపై దాడి చేసిన కాంగ్రెస్ గూండాలపై తక్షణమే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు విజ్ఞప్తి చేశారు. అలాగే గ్రామాల్లో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పేందుకు పోలీసులు వెంటనే చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ కార్యకర్తలకు రక్షణ కల్పించాలని కోరారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు బెల్లం వేణుగోపాల్, బాషబోయిన వీరన్న, బానోత్ రవి, ముత్యాల అప్పారావు, మహర్షి కొల్లిపర తదితరులు ఉన్నారు.

'కరివేద' మృతి పట్ల 'నామా' సంతాపం

ఖమ్మం, జనవరి 2: మధిర ప్రముఖుడు, సుశీల విద్యాసంస్థల అధినేత, బీఆర్ఎస్ నాయకుడు కరివేద వెంకటేశ్వరరావు, ఎర్రుపాలెం మాజీ ఎంపీపీ చావా అరుణల తండ్రి కరివేద అప్పారావు మృతి పట్ల ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. కరివేద వెంకటేశ్వరరావు (కేవీ)తో ఫోన్లో మాట్లాడి అతడి తండ్రి మరణానికి గల కారణాల గురించి అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

సండ్రకు సన్మానం

సండ్రను సన్మానిస్తున్న నాయకులు

వేంసూరు, జనవరి 2: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గురువారం సత్తుపల్లి పట్టణంలోని మాజీఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు కలిసి సండ్రను సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేయించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సండ్రను కలిసి వారిలో నాయకులు పుచ్చకాయల శంకర్‌రెడ్డి, మారోజు సురేశ్, కుక్కపల్లి సుధాకర్, గాదె శ్రీనివాసరావు, దొడ్డా వెంకటకృష్ణారెడ్డి, మోరంపూడి శ్రీధర్ బాబు, యర్రా రమేశ్ ఉన్నారు.

ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

మాట్లాడుతున్న యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి

బోనకల్లు, జనవరి 2: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన మ్యానిఫెస్టో ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి డిమాండ్ చేశారు. గురువారం బోనకల్లు వచ్చిన సందర్భంగా రంగారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 4 వాయిదాల కరువు భత్యాలను విడుదల చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు షేక్ రంజాన్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నింటినీ వెంటనే విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను పదోన్నతులు నిర్వహించాలన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఎస్‌కే. రంజాన్, జిల్లా కార్యదర్శి జీ.రామకృష్ణ, నాయకులు నెల్లూరి వీరబాబు, సద్దా బాబు, ఉపాధ్యక్షుడు పీ.గోపాలరావు, జీ.కమలాకర్, కే.వెంకటరత్నం పాల్గొన్నారు.

మెడిసిన్ విద్యార్థినికి ఆర్థిక సాయం

విద్యార్థినికి చెక్కు అందజేస్తున్న మాజీ మంత్రి అజయ్‌కుమార్, గొల్లపూడి రాంప్రసాద్

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 2: ఖమ్మం 8వ డివిజన్ గోపాలపురానికి చెందిన సురారపు పూజిత అనే విద్యార్థిని మెడిసిన్ చదివేందుకు అవసరమైన రూ. 1.20 లక్షల ఆర్థిక సాయాన్ని ఖమ్మానికి చెందిన గొల్లపూడి రాంప్రసాద్ సదరు విద్యార్థినికి అందించారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చేతుల మీదుగా గురువారం ఆ విద్యార్థినికి చెక్కును అందజేశారు. రాంప్రసాద్ మాట్లాడుతూ.. సదరు విద్యార్థిని ఎంబీబీఎస్ విద్య పూర్తయ్యే వరకు ఆమెకు అయ్యే ఫీజుల బాధ్యతను తీసుకోవాలని మాజీ మంత్రి అజయ్ నాడు చేసిన ఆదేశం మేరకు తాను ఫీజులకు సాయం అందిస్తున్నాని, ఇప్పుడు మూడో సంవత్సర ఫీజు అందించానని తెలిపారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ఎర్రుపాలెం, జనవరి 2: మండలంలోని మామునూరు నుంచి లక్ష్మీపురం వరకు నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులను గురువారం మాజీసర్పంచ్ వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో బండారు నర్సింహారావు, తలపురెడ్డి నాగిరెడ్డి, అనుమోలు కృష్ణారావు, మోహన్‌రావు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

నూతన సంవత్సరం.. అందరి జీవితాల్లో ఆనందం నింపాలి

- ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలను సక్సెస్ చేయాలి
- నూతన సంవత్సర వేడుకల్లో
- ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

కలెక్టరేట్‌లో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

మామిళ్లగూడెం, జనవరి 2: ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం నింపాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు. ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబాల్లో సంతోషం వెల్లివిరియాలని అభిలషించారు. నూతన సంవత్సరం సందర్భంగా అదనపు కలెక్టర్లు శ్రీజ, శ్రీనివాసరెడ్డి, శిక్షణ కలెక్టర్ మృణాల్ శ్రేష్టల తోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులతో కలిసి కలెక్టరేట్‌లోని తన చాంబార్‌లో గురువారం ఆయన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉద్యోగులు తమ కుటుంబాలతో ఆనందంగా ఉంటూ ప్రభుత్వ ప్రాధాన్య అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా ప్రజలకు అందించేందుకు ప్రణాళికాబద్ధంగా పని చేయాలని కోరారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం, పలువురు ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, మీడియా ప్రతినిధులు, సాంస్కృతిక సారథి కళాకారులు తదితరులు కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మహిళా శక్తి క్యాంటీన్ పరిశీలన

కలెక్టరేట్‌లోని మహిళాశక్తి క్యాంటీన్‌ను కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ గురువారం పరిశీలించారు. ప్రజలు, ఉద్యోగుల అవసరాలకు అనుగుణంగా క్యాంటీన్‌లో వసతులు, తినుబండారాలు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. ప్రధానంగా ఉద్యోగుల డిమాండ్ ప్రకారంగా మెనూ ఏర్పాటు చేయాలని, నాణ్యతలో లోటుపాట్లు రానీయొద్దని సూచించారు. అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ, శిక్షణ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, డీఆర్‌డీవో సన్యాసయ్య, తదితరులు పాల్గొన్నారు.

గామయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

గామయ్య కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీఎమ్మెల్యే సండ్ర, నాయకులు

పెనుబల్లి, జనవరి 2: కల్లూరు మండలం చండ్రుపట్ల గ్రామానికి చెందిన గొల్లమందల గామయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గురువారం మృతుడి చిత్రపటం వద్ద నివాళి అర్పించి కుటుంబసభ్యులు పరామర్శించారు. ఇటీవల గ్రామంలో మృతిచెందిన పలుకుటుంబాలను పరామర్శించారు. మాజీ జడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్‌లు జక్కంపూడి కిషోర్, గొల్లమందల ప్రసాద్, వల్లభనేని రవి, శ్రీనివాసరావు, గోసు రమణయ్య, పైళ్ల రాధాకృష్ణ, బొక్కా వెంకటేశ్వర్లు, దొడ్డపనేని రవి, పైళ్ల విశ్వనాథం, కొమ్మినేని రామ, పైళ్ల రామారావు, రైతులు పాల్గొన్నారు.

స్త్రీ టీ స్టాల్‌ను ప్రారంభించిన తహసీల్దార్

మధిర, జనవరి 2: తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్త్రీ టీ స్టాల్‌ను గురువారం తహసీల్దార్ రాలబండి రాంబాబు ప్రారంభించి మాట్లాడారు. స్త్రీ టీస్టాల్స్‌ను అన్ని మండల కేంద్రాల్లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. మధిర నియోజకవర్గంలో ఇందిరాడైరీ ఏర్పాటు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. మధిర సీఐ మధు, ఎస్సై సంధ్య, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, బీరవల్లి రాంబాబు, కాం గ్రెస్ నాయకులు సూరంశెట్టి కిషోర్, మిర్యాల రమ ణ, కోట వెంకటకృష్ణ, కర్నాటి రామారావు, బొమ్మకంటి హరిబాబు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరించిన డీఈవో

ఎర్రుపాలెం: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈవో, కారేపల్లిలో అధికారులు, ఉపాధ్యాయులు

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 2: పీఆర్‌టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను డీఈవో సోమశేఖరశర్మ గురువారం ఆవిష్కరించారు. పదో తరగతి పరీక్షల ఫలితాల్లో జిల్లా విద్యార్థులను మొదటి స్థానంలో నిలిపేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఈ సందర్భంగా డీఈవో ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు, నాయకులు అజ్మీరా సోమ్లా, రెబ్బ శ్రీనివాసరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

ఎర్రుపాలెం, జనవరి 2: పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్, డైరీని ఎంఈవో మురళీమోహన్ ఎర్రుపాలెంలో గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా బాధ్యులు, మండల అధ్యక్షుడు బీ.మదన్‌మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.బాబురావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గురునాథరెడ్డి, సంగిరెడ్డి, నాగరాజు, చిన్నప్ప, అప్పలరాజు, ఎస్‌కే.రమేశ్, ఫిలిప్, లూక్యా రాఘవ, శ్రీనివాసరెడ్డి, సుమున, శ్రావణి, మధుసూదన్ రెడ్డి, అప్పిరెడ్డి, ఎల్.శ్రీనివాసరెడ్డి, ఎం.శ్రీనివాసరావు, నర్సింహారావు, నిహాల్, సాంబయ్య, వెంకటనారాయణ, గోపికృష్ణ, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

ఖమ్మం రూరల్, జనవరి 2: యూటీఎఫ్ రూపొందించిన క్యాలండర్, డైరీని ఎంఈవో కార్యలయంలో గురువారం ఎంఈవో బీ శ్రీనివాస్, జలగంనగర్ హెచ్ఎం ఎం శ్యాంసన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఉద్దండు షరీఫ్, నాయకులు వట్టికొండ శ్రీనివాసరావు, నార్ల నవీన్‌కుమార్, పణితి మహేశ్, ప్రసాదరావు, శైలజ, సతీశ్, సత్యనారాయణ, లక్ష్మీకుమారి, రంగమ్మ, రమేశ్, షాబుద్దీన్, కృష్ణారావు పాల్గొన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

కారేపల్లి,(ఏన్కూర్) జనవరి 2: యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను ఏన్కూర్ తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో రమేశ్, ఎంఈవో హెచ్ శ్రీనివాస్ గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు బీ.రాంచంద్, ఎం.పుల్లయ్య, శ్రీదేవి, నర్సింహరావు, రాఘవరావు, శంకర్రావు, హతీరాం, ఎం.నాగేశ్వరరావు, చంద్రశేఖర్, రవి, గోపాల్, లక్ష్మి, సింధు, సునీల్, ఇక్బాల్ పాల్గొన్నారు.

ఎస్‌టీయూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

కొణిజర్ల, జనవరి 2: ఎస్‌టీయూ రూపొందించిన డైరీ, క్యాలెండర్‌ను ఎంఈవో అబ్రహం, పలు పాఠశాలల హెచ్ ఎంలు గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కొణిజర్ల, పల్లిపాడు కాంప్లెక్స్ హెచ్ఎంలు శాంతికుమారి, సుజాత, గుబ్బగుర్తి జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం శివనారాయణ, ఎస్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ కరామత్ అలీ, కొణిజర్ల మండల అధ్యక్షుడు షేక్ సైదా, మహిళా కార్యదర్శి నాగమణి పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ

వైరాటౌన్, జనవరి 2: టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 సంవత్సర డైరీ, వాల్ క్యాలెండర్లు, స్టిక్కర్ క్యాలెండర్లను గురువారం మండల కేంద్రంలో వివిధ కార్యాలయాల్లో ఎంపీడీవో రమేశ్, తహసీల్దార్ శేషగిరిరావు, ఎంఈవో హెచ్.శ్రీనివాస్ ఆవిష్కరించారు. రామచంద్, పుల్లయ్య, శ్రీదేవి, పుల్లయ్య, నర్సింహారావు, రాఘవరావు, శంకర్‌రావు, చంద్రశేఖర్, సునీల్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

గోనెసంచులను ప్రభుత్వం తక్షణమే సమకూర్చాలి

బోనకల్లు, జనవరి 2: మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంలో గోనెసంచులు కొరతతో ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోయాయని, ప్రభుత్వం తక్షణమే స్పందించి గోనెసంచులను సమకూర్చాలని తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం జిల్లా సమితి సభ్యుడు పారుపల్లి నర్సింహారావు డిమాండ్ చేశారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం స్పందించి గోనెసంచులను అందుబాటులో తీసుకువచ్చి రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు యంగల ఆనందరావు, తూము రోషన్‌కుమార్, ఆకెన పవన్, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, గుంపుల జయరాజు పాల్గొన్నారు.

సత్తుపల్లిలో పర్యటించిన మాజీఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లిటౌన్, జనవరి 2: పట్టణంలో మాజీఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గురువారం పర్యటించారు. పట్టణంలోని వేంసూరు రోడ్డులో నూతనంగా నిర్మించిన శ్రీనిధి హాస్పిటల్, టెక్స్‌టైల్స్ షాపును ప్రారంభించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని హాస్పిటల్ యాజమాన్యాన్ని కోరారు. సండ్ర వెంకటవీరయ్యను, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్‌ను షాపు యజమాని సత్కరించారు.

నూతన సంవత్సర వేడుకలు

పట్టణంలోని సండ్ర క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్, మాజీజడ్పీటీసీ కూసంపూడి రామారావు, నాయకులు కొత్తూరు ఉమ, అమరవరపు కృష్ణారావు, నడ్డి ఆనందరావు, అంకంరాజు, నరుకుళ్ల శ్రీనివాసరావు, చాంద్‌పాషా, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, వేముల శ్రీను, వినుకొండ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్, రోడ్డు ప్రమాదాలపై అవగాహన

కొణిజర్ల, జనవరి 2: జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా కొణిజర్లలోని సమత సూపర్‌జెమ్స్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో రవాణా శాఖ వైరా ప్రాంతీయ అధికారి ఏ వరప్రసాద్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రవిచంద్ర ట్రాఫిక్ రూల్స్, రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సెల్‌ఫోన్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నపడం, సీట్‌బెల్ట్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు గురించి ప్రజలకు వివరించాలని కోరారు. గతంలో రవాణా శాఖలో హోంగార్డుగా పనిచేసి రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన గొడ్డుగర్ల వెంకటరమణ కుమార్తె లిఖితను పరామర్శించారు. ప్రిన్సిపాల్ కొనతం ఉమాశంకర్, కొణిజర్ల మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావులు వైరా రవాణా శాఖ ప్రాంతీయ అధికారి వరప్రసాద్ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు కరాటే మాస్టర్ విరాళం

ఖమ్మం రూరల్, జనవరి 2: మండలంలోని ఎం వెంకటయపాలెం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఖమ్మం నగరానికి చెందిన కారాటే మాస్టర్ రాము రూ.10వేల చెక్కును గురువారం ఉపాధ్యాయురాలు విజయలక్ష్మికి అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం డీవీఎన్ మూర్తి, జీ శ్రీనివాసరావు, వాణి, రవిందర్, జగదీశ్, విజయ్‌కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు పరామర్శ

మధిర రూరల్, జనవరి 2: మండలంలోని జాలిముడి గ్రామంలో గురువారం జరిగిన మాజీ సర్పంచ్ శీలం వీరమ్మ దశదిన కర్మకు జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబసభ్యులను పరామర్శించారు. అదే గ్రామంలో కారుమంచి అబ్బురం అనారోగ్యంతో ఉండటంతో పరామర్శించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, మండల, టౌన్ పార్టీ కార్యదర్శులు భాస్కర్‌రెడ్డి, అరిగె శ్రీవవాసరావు, అప్పారావు, ఇక్బాల్ పాల్గొన్నారు.

వృద్ధులు, వితంతువులకు రగ్గులు పంపిణీ

సత్తుపల్లిటౌన్, జనవరి 2: నవచైతన్య స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో వృద్ధులు, వితంతువులకు పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌కాలనీ, మండలంలోని పలుగ్రామాల్లో గురువారం దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష, ప్ర ధాన కార్యదర్శులు గాదె నర్సింహారెడ్డి, తోట కిరణ్ సంస్థ డైరెక్టర్లు మాదిరాజు పుల్లారావు, గాదె నాగు, గుడిపుడి సుధీర్, సురేంద్రసింగ్, మైలమాల ఏషయ్య, కాంతారావు, పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధం

వైరాటౌన్, జనవరి 2: ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సీపీఎం సిద్ధంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయకపోతే ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం ఏన్కూరులో జరిగిన వైరా డివిజన్‌స్థాయి విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ప్రజలకు ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

శాంతమ్మకు నివాళి

కొణిజర్ల, జనవరి 2: మండల పరిధిలోని తనికెళ్ల గ్రామానికి చెందిన యాసా శాంతమ్మ మూడో వర్ధంతిని గురువారం నిర్వహించారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ రంజాన్ పాల్గొని శాంతమ్మ చిత్రపటం వద్ద నివాళి అర్పించారు.

పద్మశ్రీ వనజీవి రామయ్యను కలిసిన నల్లగొండ సమ్మయ్య

వనజీవితో కలిసి మొక్కను నాటుతున్న నల్లగొండ సమ్మయ్య

ఖమ్మం రూరల్, జనవరి 2: నూతన సంవత్సరం పురస్కరించుకొని గ్రీన్ ఇండియా చాలెంజ్ అవార్డు గ్రహీత, వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య బుధవారం మండలంలోని రెడ్డి పల్లిగ్రామంలో పద్మశ్రీ వనజీవి రామయ్యను కలిశారు. తొలుత ఆయన వన జీవితో కలిసి జిల్లా కలెక్టర్‌ను కలెక్టర్ కార్యాలయంలో కలిసి మామిడి మొక్క ను అందజేశారు. అనంతరం మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో వనజీవి ఇంటివద్ద ఎర్రచందనం మొక్కను ఆయన నాటారు. కార్యక్రమంలో విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్ చెల్మికచారి, గుండెబోయిన రమేశ్, శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి అథ్లెటిక్స్‌కు నయాబజార్ విద్యార్థి

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 2: ఖమ్మంలోని నయాబజార్ కళాశాలలో చదువుతున్న విద్యార్థి వెంకటసాయి జార్ఖండ్‌లో జరుగనున్న జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కేఎస్ రామారావు గురువారం తెలిపారు. జార్ఖండ్‌లో జరిగే పోటీలకు వెళ్లేందుకు కళాశాల సిబ్బంది రూ.4 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా సదరు విద్యార్థిని పీడీ వెంకటేశ్వర్లు, అనిత అభినందించారు.

టెన్త్ విద్యార్థులకు 'మొదటి స్పెల్' ప్రారంభం

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 2: జిల్లాలో పదో తరగతి విద్యార్థులకు స్పెషల్ టెస్టుల్లో భాగంగా మొదటి స్పెల్ గురువారం ప్రారంభమైంది. ఖమ్మం నగరంలోని ఎన్ఎస్‌సీ కాలనీలో జరుగుతున్న ఈ పరీక్షలను అకడమిక్ మానిటరింగ్ అధికారి కేశవపట్నం రవికుమార్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'ఓపెన్' పరీక్షల ఫీజు షెడ్యూల్ విడుదల

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 2: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ 2024-25 విద్యాసంవత్సరంలో నిర్వహించే ఓపెన్ టెన్త్, ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు ఫీజు చెల్లించే షెడ్యూల్ విడుదలైనట్లు డీఈవో సోమశేఖరశర్మ, కోఆర్డినేటర్ మద్దినేని పాపారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఈ నెల 9 నుంచి 22 వరకు ఫీజు చెల్లించవచ్చునని వివరించారు.

నేడు మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 2: సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఈ నెల 3న శుక్రవారం అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో తప్పనిసరిగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించాలని డీఈవో సోమశేఖరశర్మ గురువారం ఒక ప్రకటనలో సూచించారు. బాలికల విద్య కోసం, మహిళల అభ్యున్నతి కోసం సావిత్రీబాయి పూలే చేసిన కృషిని ఈ సందర్భంగా అన్ని విద్యాసంస్థల్లోని విద్యార్థులకూ వివరించాలని కోరారు. ఆయా విద్యాసంస్థల్లో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను సత్కరించాలని అన్నారు.

గ్రేస్ సర్వీస్ సొసైటీ గిఫ్ట్‌ప్యాక్‌ల పంపిణీ

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 2: గ్రేస్ సర్వీస్ సొసైటీ ద్వారా పాండురంగాపురం ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీల కేంద్రాల విద్యార్థులకు గిఫ్ట్ ప్యాక్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రేమలత, జాన్ రమేశ్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

'రేపు ఖమ్మంలో జాబ్ మేళా'

మామిళ్లగూడెం, జనవరి 2: జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 4న ఖమ్మంలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎన్.మాధవి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రైవేటు రంగంలోని క్రెడిట్ యాక్సిస్ గ్రామీణ్ లిమిటెడ్ సంస్థలో ట్రైనీ మేనేజర్ ఉద్యోగాల భర్తీ కోసం ఆసక్తి ఉన్న నిరుద్యోగులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హత